

హైదరాబాద్ వార్త

# భౌ..భౌ ..భౌభౌ

☛దాడిచేస్తున్నాయ్...కరుస్తున్నాయ్ ☛నగర వీధుల్లో కుక్కల స్వైర్య విహారం ☛ఫిర్యాదు చేస్తే తెల్లారే పట్టుకుంటున్నట్లు మెసేజ్ ☛రికార్డుల్లోనే నియంత్రణ ఆపరేషన్లు ☛అవినీతికి కేరాఫ్‌గా మారిన వెటర్నరీ విభాగం ☛సామాన్య ప్రజలకు తప్పని తిప్పలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** హైదరాబాద్ మహానగరంలో కుక్కలు బెంబేలెత్తిస్తున్నాయి. తమ కాలనీలో కుక్కలు చాలా ఇబ్బందులు పెడుతున్నాయి...కుక్కలను పట్టుకుని వెళ్లాలంటూ జిహెచ్ఎంసి కాల్‌సెంటర్‌కు ఫోన్ చేస్తే స్పందన ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని నగర వాసులు అంటున్నారు. ఒకవేళ ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే మరుసటి రోజు కుక్కలను పట్టుకుని వెళ్లామని సమాచారం మొబైల్‌కు సమాచారం అందిస్తున్నారు. దీంతో చాలా మంది ఫిర్యాదు చేయడం మానేసారు. ఒకసారి కాదు...రెండు సార్లు కాదు...ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా...ఒకటే సమాచారం. మీ కాలనీలో నాలుగు కుక్కలను పట్టుకుని వెళ్లామంటూ ఎస్ఎంఎస్ ప్రత్యక్ష్యమవుతుంది. అసలు ఆ ప్రాంతానికి కనీసం కుక్కలను తీసుకుని వెళ్లేందుకు వాహనం కనిపించదు...కానీ కుక్కలను పట్టుకుని వెళ్లినట్లు సమాచారం ఇస్తారు. ఇటీవల వెటర్నరీ విభాగం అధికారుల నిర్లక్ష్యంతో కాలనీల్లో కుక్కల స్వైర్యవిహారం పెరిగింది. తాజాగా అంబర్‌పేట్‌లో కుక్కల దాడిలో మరణించిన చిన్నారి ప్రదీప్ మృతి అందరినీ కలిచివేసింది. 2016 ఫిబ్రవరి 12న కుషాయిగూడలో ఎనిమిదేళ్ల బాలికపై వీధికుక్కలు దాడి చేశాయి. తీవ్ర గాయాలైన బాలిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. 2020 ఆగస్టు 25న లంగర్‌హౌజ్‌లో నలుగురు చిన్నారులను కుక్కలు విచక్షణరహితంగా కరిచాయి. 2021 జనవరి 30న పాతబస్తీ బహదూర్‌పురాలో బాలుడిపై దాడిచేసిన శునకాలు అతడు ప్రాణాలు విడిచేవరకు వదిలిపెట్టలేదు. 2022 డిసెంబర్ 12న ఫిర్జాదిగూడలో కుక్కల దాడిలో చిన్నారికి తీవ్రగాయాలయ్యాయి. ఇలా నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిత్యం ఈఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు శివారు ప్రాంతాల్లో ఒకకోటి 30లక్షల మంది జనాభా ఉండగా మొత్తం 13లక్షలకుక్కలు ఉన్నట్లు తెలుస్తుంది. ఒక్కో శునకం కుటుంబ నియంత్రణ కోసం రూ.1500ఖర్చు చేస్తున్నట్లు అధికారులు లెక్కల్లో చూపుతున్నారు. ప్రతిరోజూ 200కుక్కలకు ఆపరేషన్ చేస్తున్నామంటున్నారు. అయితే కాకి లెక్కలు చెబుతూ అధికారులు డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు అధికారుల లెక్కలు మాత్రం ఇందుకు విరుద్దంగా ఉన్నాయి. గ్రేటర్ పరిధిలో 4లక్షల 61 వేల కుక్కలు ఉన్నాయని, వాటిలో 75శాతం కుక్కలు ఉంటే 3లక్షల 20వేల కుక్కలకు స్టేరలైజేషన్ పూరితనత చేశామని బల్దియా వెటర్నరీ అధికారులు చెబుతున్నారు. ఒక్కో కుక్కకు 1500 ఖర్చు చేస్తున్నామని జిహెచ్ఎంసి పరిధిలో 5 యానిమల్ కేర్ సెంటర్లు ఉన్నాయని ప్రతిరోజూ 200కుక్కలకు ఆపరేషన్ చేస్తున్నామని పేర్కొంటున్నారు.

**ప్రతి వందమందిలో ఒక్కరు..**

కాగా కుక్కలకు నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రకటనలు తప్ప ఆచరణలో మాత్ర కనిపించడం లేదు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో కలిపి 75వేలకు పైగా కుక్కకాట్లు నమోదు అవుతున్నాయి. అంటే ప్రతి 100మందిలో ఒకరు కుక్కకాటుకు గురౌతున్నారు. ప్రతి యేడాది ఈ కాటుగురయ్యేవారితో పాటు మృత్యువాత పడేవారి సంఖ్య కూడా పెరుగుతుంది. అధికారుల లెక్కల ప్రకారం ప్రతి సంవత్సరం సరాసరి 50వేలు కుక్కకాటు కేసులుగా చూపుతున్నారు. కానీ ప్రైవేటు ఆసుపత్రులలో 20-30వేల వరకు నమోదును లెక్కలోకి తీసుకోవడం లేదు. వెటర్నరీ విభాగంలో అవినీతి పెరిగిపోవడంతో కుక్కల నిధుల నీళ్లల ఖర్చు అవుతున్నాయి కానీ కాలనీలకు నెలకు ఒక్కసారి కూడా కుక్కలను తీసుకుని వెళ్లే వాహనం కనిపించదు. డీజిల్‌కు, సిబ్బంది నిర్వహణకు, ఇలా చెప్పుకుంటూ పోతే లక్షలాది రూపాయలు మాత్రం ఖర్చు చూపుతున్నారు.

## భారత్ జోడో ఆల్ ఇండియా యు-19, టి-20 ఛాంపియన్‌షిప్ పోటీలు



విన్నర్, రన్నరఫ్ కప్‌లను ప్రదర్శిస్తున్న విహెచ్

**సైఫాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** దేశ ప్రజల ఐక్యత కోసం ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన భారత్ జోడో యాత్ర విజయవంతం అయినందుకుగాను మార్చి 22వ తేదీ నుంచి 25వ తేదీ వరకు హైదరాబాద్ వేదికగా భారత్ జోడో ఆల్ ఇండియా అండర్-19, టి-20 డే అండ్ నైట్ క్రికెట్ ఛాంపియన్‌షిప్-2023 నిర్వహిస్తున్నామని క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు తెలిపారు. మంగళవారం బషీర్‌బాగ్‌లోని ఫతేమైదాన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వి.హనుమంతరావు మాట్లాడుతూ ఈ ఛాంపియన్‌షిప్ పోటీలు నగరంలోని ఎల్‌బి స్టేడియం, విజయ్‌ఆనంద్, అంబర్‌పేట్ వాటర్ వర్క్స్ గ్రౌండ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో దేశంలోని హర్యానా, ఢిల్లీ, తమిళనాడు, తెలంగాణ, విదర్భ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 12 టీమ్‌లు పాల్గొంటాయని చెప్పారు. తాను క్రీడల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రాజీవ్‌గాంధీ క్రీడలకు చేసిన సేవలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద, మధ్యతరగతికి చెందిన క్రీడాకారులు ఈ పోటీలను ఉపయోగించాలనే ఉద్దేశ్యంతోనే ఈ క్రీడలను నిహిస్తున్నామన్నారు.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిననాటినుంచి ప్రతిపక్ష పార్టీలను, నాయకులను ఎలా అణగదొక్కాలనే ఉద్దేశ్యంతోనే ఈడి, సిబిఐ సంస్థలు దాడులు చేస్తున్నాయని, అక్రమంగా అరెస్టులు, కేసులు బనాయించడం అత్యంత దారుణమని వి.హనుమంతరావు చెప్పారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర విజయవంతంగా అయినందున సోనియా గాందీ సమక్షంలో ఛత్తీస్‌ఘడ్‌లో నిర్వహిస్తున్న ఎఐసిసి ప్లినరీ సమావేశాలను అడ్డుకునేందుకు కక్షపూరితంగా ప్రధాని నరేంద్రమోదీ, సిఎం కెసిఆర్ అడ్డుకునే చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శంభుల శ్రీకాంత్‌గౌడ్. అవినాష్, జలంధర్, రజనీకాంత్, మహేందర్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కుచట్టాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

### శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న బండా ప్రకాశ్, వర్రె వెంకటేశ్వర్లు, కేశవులు తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆర్‌టిఐ యాక్ట్ అవగాహన కొరకు కరపత్రాన్ని ఆవిష్కరించారు. జాతీయ అధ్యక్షులు బొమ్మరబోయిన కేశవులు అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో బండా ప్రకాశ్‌తోపాటు టిఆర్‌టిఐ మాజీ ఛీఫ్ కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు ముఖ్యఅతిధులుగా హాజరై ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక్కపౌరుడు సమాచార హక్కు చట్టాన్ని అవగాహన చేసుకుని ఉపయోగించుకున్నప్పుడు ఈదేశంలో అన్ని రంగాల్లో లంచగొండితనాన్ని అంతమొందించవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ అపెక్స్ కమిటీ కన్వీనర్ శ్రీవైద్యం వెంకటేశ్వర్లు, జాతీయ కోఆర్డినేటర్ గాదం ఉత్తరయ్య, రాష్ట్ర కన్వీనర్ బండమీది అంజయ్య, పుప్పాల రంగారెడ్డి, యాదగిరి, అమృతరావు, వంగాల అవినాష్ ,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శునకాల దాడిలో ప్రాణాలు పోతున్న పట్టదా?

**-మారుతినగర్‌లో నాలుగు ఏళ్ల బాలుడుపై శునకాల దాడి**
**-ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు**



రిషికి గాయాలైన దృశ్యాలు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ఆడుకుంటున్న బాలుడిపై శునకాలు దాడి చేసి గాయపరిచాయి. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్తపేట డివిజన్ మారుతినగర్‌లో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. మారుతినగర్ రోడ్‌నెంబర్ 18లో పరిమళ క్లాసిక్ వాచ్మెన్‌గా పనిచేసే బాలు కొడుకు రిషి(4) ఆడుకుంటుండగా కొన్ని శునకాలు వచ్చి అతనిపై దాడిచేసి తీవ్రగాయాలు చేశాయి. పరిస్థితిని గమనించిన తల్లిదండ్రులు వెంటనే బెదిరించడంతో శునకాలు పారిపోయాయి. గాయాలపాలైన బాలుడిని వెంటనే కొత్తపేటలోని ఓమ్ని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఇటీవల కాలంలో ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున శునకాలు ఈ కాలనీలోకి వస్తున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో గుంపులుగా వస్తున్న శునకాలు దారివెంట వెళ్లే వారిని వెంబడించి దాడికి పాల్పడుతున్నాయి. సోమవారం అంబర్‌పేటలో కూడా ఓ బాలుడుపై శునకాలు దాడి చేసి ప్రాణాలు తీశాయి. ఇంత జరుగుతున్న జిహెచ్ఎంసి, సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం పట్ల కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగోల్ డివిజన్ ఫతులాగూడలో శునకాలు చికిత్స కేంద్రానికి నగరంలోని పలు ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన శునకాలకు చికిత్స అనంతరం తీసుకువచ్చిన ప్రాంతంలో వదిలి వేయకుండా ఎల్బీనగర్ పరిసర ప్రాంతాలలో వదిలి వేయడం వల్ల శునకాలు బాటసారులపై దాడులకు పాల్పడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలోని శునకాలను తీసుకు వెళ్లాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పేదల గుడిసెలను కూల్చొద్దు



ఎర్రమంజిల్ కాలనీలో పేదల గుడిసెలను కూల్చొద్దని నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

ఎర్రమంజిల్ కాలనీలో నివాసం ఉంటున్న పేదలను మంగళవారం ఉదయం 10 నిమిషాల్లో ఖాళీ చేయాలని అధికారులు బెదిరించినట్లు బాధితులు వాపోయారు. ఈ క్రమంలో వారికి ప్రత్యామ్నాయ నివాసాలు ఏర్పాటు చేయాలని ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఆమె రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఉన్నారు.

## తరాలు మారినా తరగని భాష తెలుగు

**సైఫాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** తరాలు మారినా తరగని భాష తెలుగు భాషని దీన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని రాష్ట్ర శాసన మండలి డిప్యూటి చైర్మన్ డా.బండా ప్రకాష్ చెప్పారు. ప్రస్తుతం రోజురోజుకు తెలుగు భాషతీవ్ర అసమానతలకు గురవుతున్నదని అమ్మ భాష తెలుగును మరిస్తే అమ్మను మరిచినట్లేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హైదర్‌గూడలోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. దేశ భాషలందు తెలుగు లెస్సా అని నాడు శ్రీకృష్ణదేవరాయులు కొనియాడారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విదేశాలలో సైతం మన మాతృభాష తెలుగును అభ్యసిస్తున్నారని, కాని తెలుగు రాష్ట్రాలలో ఆంగ్లంపై ముక్కువ ఎక్కువ చూపించడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం అధ్యక్షుడు డా.రాజ్‌నారాయణ్ ముదిరాజ్ మాట్లాడుతూ అందరం కలిసి తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ అడ్మిషన్స్ విభాగం జాయింట్ డైరెక్టర్ మహ్మద్ అక్తర్‌ఆలీ, ప్రొఫెసర్ దయానంద్‌ఆర్య, ప్రొఫెసర్ మాయాదేవి, ప్రొఫెసర్ అబ్దుల్ మొయిద్, ప్రశాంత్, ప్రేమ్‌చంద్, రాధారిరామ్మోహన్, డా.గుండ్లపల్లి శ్రీనివాస్, ప్రదీప్, సుచరితచౌహన్, అల్లుడు జగన్ పాల్గొన్నారు. కాగా పలువురు ప్రముఖులను ఈ సందర్భంగా ముఖ్యఅతిధి ఘనంగా సత్కరించారు.

## భిన్న నాట్య సమ్మేళనం 'భారతీయం'

**సైఫాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** నవ రసాలను విఖ్యాత నాట్య గురువు రాజేశ్వరి సాయినాథ్ హావభావాలతో నర్తించగా, దేవిశ్రీ పట్నాయక్ ఒరిస్సా సంప్రదాయ నాట్య ప్రక్రియ ఒడిసిలో శివ పంచాక్షరీని మనోహర అభినయంతో ప్రేక్షకులను ముగ్దులను చేశారు. ప్ర ముఖ నాట్య సంస్థ కథక్ కళా క్షే త్ర నిర్వహణలో మంగళవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన ఆడిటోరియంపై 'భారతీయం' పేరిట దేశంలోని వివిధ ప్రాంతాల శాస్త్ర నృత్య ప్రక్రియలు ప్రదర్శించారు. సులగ్న బెనర్జీ, కథక్ నృత్య శైలిలో గణేశస్తుతి తో కార్యక్రమం అరంభించి కళావతి రాగానే గుణంగా తరానా నర్తించారు. చివరిగా పెరిని కుమార్ పెరిణి తాండవంలో కైవారం అద్భుతంగా సాగింది. నిర్వహకుడు కథక్ అంజిబాబు కళాకారులను రఫీతో కలిసి సత్కరించారు.




ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్న నృత్య కళాకారులు

## 'ఖేలో తెలంగాణ-జీతో తెలంగాణ'

### క్రీడా మైదానాలను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



కీడాకారులతో కరచాలనం చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 40కిపైగా మైదానాల్లో 'ఖేలో తెలంగాణ-జీతో తెలంగాణ' పేరుతో క్రీడోత్సవాలు జరుగుతున్న మైదానాలను కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. కాచిగూడ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న కబడ్డి, ఖోఖో క్రీడాకారులతో కేంద్రమంత్రి కరచాలనం చేశారు. అనంతరం అంబర్‌పేటలోని మున్సిపల్ మైదానంలో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌కు ముందు టాస్ వేసిన అనంతరం ఆయా జట్లకు క్రికెట్ కిట్స్‌ను కేంద్ర మంత్రి అందించారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక మల్టీనేషనల్ కంపెనీల అధిపతులు భారతీయులేనని, వారు సత్తాచాటిన విధంగానే క్రీడల్లోనూ దేశం ఆ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కబడ్డి, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్ తదితర పోటీలను నిర్వహించారు. కేంద్ర మంత్రి వెంట బిజెపి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావు, బిజెపి రాష్ట్ర నేత వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### హర్యానా కురుక్షేత్రంలో జరిగిన క్రీడల్లో రాణించిన క్రీడాకారులు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** హర్యాన కరుక్షేత్రలో ఈ నెల 16 నుంచి 19 వరకు జరిగిన మాస్టర్స్ అథెటిక్స్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొన్న మాస్టర్స్ అథ్లెట్స్ 85 మెడల్స్, ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రం పేరు నిలబెట్టారు. రాష్ట్రం నుంచి 163 మంది మాస్టర్ అథ్లెట్స్ పాల్గొని 25బంగారు, 36 రజత 24 కాంస్య పథకాలను సాధించారు. కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోషియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్ సహకారంతో మాస్టర్ అసోసియేషన్ లైప్ట్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మన్ రెడ్డి, జిఎస్, రాగిరి ప్రభుకుమార్‌ల ఆధ్వర్యంలో క్రీడల్లో క్రీడాకారులు రాణించారు. క్రీడా పోటీల్లో పాల్గొని కురుక్షేత్రం నుంచి నగరాని వచ్చిన క్రీడాకారుల వివారాలను వారు వెల్లడించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్స్ అథ్లెట్స్ అంజిరెడ్డి, మల్లారెడ్డి, రామస్వామి యాదవ్, లక్ష్మి, సత్యనారాయణ, షకీబ్, పేరుక మహేందర్ తధితరులు పాల్గొన్నారు.

### రెడీమెడ్ బట్టల షాపులో అగ్ని ప్రమాదం

**మెహిదీపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** షాక్ సర్క్యూట్‌తో రెడీమెడ్ బట్టల షాపులో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన సోమవారం అర్ధరాత్రి హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సైదాబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్లెపల్లిలోని రెడీమెడ్ బట్టల షాపులో షాక్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో స్థానికులు భయాందోళనలకు గురైనారు. కొద్ది సేపట్లోనే మంటలు ఎగిసిపడి పక్కనే ఉన్నటువంటి పాల డైరీ షాపులకు అంటుకున్నాయి. పక్కనే ఉన్నటువంటి స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి, స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. రూ.25 లక్షల వరకు ఆస్థినష్టం జరిగి ఉండవచ్చునని భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ జఫర్‌ఖాన్ సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.

### హాబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అగ్నిప్రమాదం....

**అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 21ప్రభాతవార్త:** హాబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి బట్టల షోరూం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...హాబీబ్‌నగర్ ప్రాంతంలో బట్టల షోరూంతోపాటు ప్రక్కనే ఉన్న పాలు పెరుగు షాపులో కూడా మంటలంటుకుని అగ్నిప్రమాదం చోటు చేసుకుందన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అగ్నిమాపక దళానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. అయితే అగ్నిప్రమాదం జరిగినప్పటికి బట్టల షోరూం యాజమాని ఎలాంటి ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు. ఈకేసును హాబీబ్‌నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు తోడ్పడతాయి

### ఖేలో సికింద్రాబాద్ జీతో సికింద్రాబాద్ క్రీడా ఉత్సవాలు ప్రారంభం



క్రీడలను ప్రారంభిస్తున్న కార్పోరేటర్‌లు (క్రికెట్ టోర్నమెంట్)

**ధర్నాచౌక్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** యువతలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని కవాడిగూడ కార్పోరేటర్ రచనశ్రీ, గాంధీనగర్ కార్పోరేటర్ పావని వినయ్‌కుమార్ అన్నారు. మంగళవారం దోమలగూడలోని ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఖేలో సికింద్రాబాద్ జీతో సికింద్రాబాద్ క్రీడా ఉత్సవాలలో భాగంగా యువతకు క్రికెట్, కోకో క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణించి యువత దేశానికి, రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. అనంతరం సికింద్రాబాద్ జిల్లా స్పోర్ట్స్ ఇన్‌చార్జి బీజేవైఎం నగర అధ్యక్షులు మద్దూరి శివాజీ మాట్లాడుతూ మొదటి రోజు ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 14 క్రికెట్ టీంలు, 14 కోకో టీంలు క్రీడల్లో పాల్గొన్నారని తెలిపారు. మరో మూడురోజుల పాటు ఇక్కడ ఈ క్రీడలు కొనసాగుతాయని పేర్కొన్నారు. క్రీడాభిమానులు, యువత ఈ క్రీడాపోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్రీడా ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కే.పరిమళకుమార్, బీజేవైఎం నగర మాజీ అధ్యక్షులు ఎ.వినయ్‌కుమార్, డివిజన్ బీజేపీ అధ్యక్ష కార్యదర్శులు ఎం.సి.మహేందర్‌బాబు, ఏ.ప్రభాకర్ గంగపుత్ర, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పూసరాజు, సురేష్ ముదిరాజ్, శ్రీనివాస్‌ముదిరాజ్, నాయకులు జి.వెంకటేష్, కుమార్‌గౌడ్, దిలీప్ యాదవ్, అనిల్, మోహన్‌సాయి, నవీన్, సుదాను, శక్తిసింగ్ తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

### మూడోసారీ ఆడపిల్ల పుట్టిందని..తండ్రి ఆత్మహత్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** గతంలో ఇద్దరు ఆడపిల్లలు ఉండగా..మూడోసారి అమ్మాయి పుట్టడంతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాజేంద్రనగర్ పరిధిలోని అత్తాపూర్ ఔట్‌పోస్టు ఎస్సై కిషన్‌జీ తెలిపిన వివరాల ప్రకారం..సులేమాన్‌నగర్‌కు చెందిన మహ్మద్ అహ్మద్ (35)కు భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఫర్నిచర్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పదిహేను రోజుల క్రితం భార్య కాన్పుకోసం కర్ణాటక రాష్ట్రంలోని తన పుట్టింటికి వెళ్లింది. మూడోసారి కూడా ఆడపిల్లకు జన్మనిచ్చిం ది. దీంతో అహ్మద్ కొన్ని రోజులుగా ముభావంగా ఉంటున్నాడు. సోమవారం ఇం ట్లో ఎవరులేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు.

## విధ్వంసం సృష్టించిన వారికి శిక్ష వేయరా?

### బాంబు పేలుళ్ల బాధితుల ఆగ్రహం

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ఉగ్రవాదులు చేపట్టిన బాంబు దాడిలో అనేకమంది ప్రాణాలు పొట్టన పెట్టుకున్న వారిని చట్టం కఠినంగా శిక్షించాలని బాధితులు డిమాండ్ చేశారు. దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్లకు మంగళవారంతో పదేళ్లు పూర్తయ్యాయి. 2013 ఫిబ్రవరి 21 సాయంత్రం 6.45 నిముషాలకు జరిగిన జంట బాంబు పేలుళ్లలో 17మంది అమాయకులు మృతి చెందారని, వందలాది మంది అమాయకులు క్షతగాత్రులైనా వారిని నేటికి ఎందుకు శిక్షించడం లేదని బాధితులు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. జంట పేళ్లిళ్ల 10సంవత్సరాలు అయిన సందర్భంగా సంఘటన స్థలం వద్ద బాధితులో సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జంట పేలుళ్లలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని లేదంటే వారిని వదిలేస్తే మేమే శిక్షిస్తామంటూ బాధితులు ఆగ్రహంతో ఊగిపోయారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రజలు అంతా ఏకం కావాలని కోరారు. పేలుళ్లకు పాల్పడిన ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాద సంస్థకు చెందిన ఐదుగురు నిందితులకు ఉరిశిక్ష ఖరారు చేసిన ఎన్ఐఏ స్పెషల్ కోర్టు నేటికీ ఎందుకు అమలు చేయలేకపోతుందని ప్రశ్నించారు. ఇటువంటి ఉగ్రవాద సంస్థల వల్ల అమాయకులు నిండు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జంట పేలుళ్ల కేసులో ఉన్న దొషులకు వెంటనే ఉరి శిక్ష అమలు చేయాలనీ బాధితులు డీమాండ్ చేశారు. జంట పేలుళ్లలో వందలాదిమంది జీవితాలు నిర్మానుష్యంగా మారాయని వారికి ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. జంట పేలుళ్లలో గాయపడిన కుటుంబాలకు ప్రభుత్వాలు ఆదుకొని సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు.



ఆందోళన చేస్తున్న బాధితులు

# సేవాలాల్ జయంతి ముగింపు సభను విజయవంతం చేయండి

**-జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శివరాం నాయక్**



**చౌడపూర్ ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శివరాం నాయక్ మరియు బంజారా నాయకులు ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ముగింపు సభ బుధవారం నిర్వహిస్తున్నట్టు పత్రికా సమావేశంలో తెలిపారు.కుల మతాలకు అతీతంగా నాయకులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి నాయక్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్,మండల ఉపాధ్యక్షుడు నరసింహ నాయక్, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,చేవ్య యాదయ్య,నిల్య నాయక్, రాము,పాల్గొన్నారు.

## మురికి కాలువ నిర్మాణ పనుల తనిఖీ



**మేడ్చల్ ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** మేడ్చల్‌లోని గుండ్లపోచంపల్లి పరిధిలోని 13వ.వార్డులో 3.5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అంతర్గత మురికి కాలువ నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ దొడ్ల మల్లిఖార్జున్ ముదిరాజ్‌తో కలిసి కమిషనర్ వి.రాములు ,డిఈ దుర్గాప్రసాద్,హరికృష్ణ,సహ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణా లు పాటించి త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి : ఎంపీడీఓ



హరితహారం కింద నాటిన మొక్కల చుట్టు పిచ్చి మొక్కల తొలగించడంతో వాటిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ లక్ష్మీనారాయణ,

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త;** గ్రామాలల్లో హరితహారం కింద నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీడీఓ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని ఇందోల్ గ్రామంలో పర్యాటించి రోడ్డుకు ఇరువైపుల నాటిన హరితహారం కింద నాటిన మొక్కల చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. ఎండాకాలం సందర్బంగా ప్రతి రెండు రోజులకు ఒకసారి మొక్కలకు నీళ్ల పెట్టాలని వారు పేర్కొన్నారు,

## అర్ధరాత్రి తాండూరులో హైడ్రామా .!

**- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఇంటిపై దాడి**



మురళీగౌడ్ ఇంట్లో ద్వంసమైన ఫర్నీచర్.

**తాండూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో సోమవారం అర్ధరాత్రి హైడ్రామా నెలకొంది. జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్ ఇంటిపై కొందరు యువకులు దాడికి పాల్పడ్డారు. అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి రాళ్లతో దాడికి పాల్పడుతూ భీభత్సం సృష్టించారు. ఈ సంఘటన తాండూరులో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. తాండూరు నియోజకవర్గం యాలాల మండలం దేవనూర్ శివస్వాముల ఘటనలో జైలుకు వెళ్లిన మురళీకృష్ణగౌడ్ సోమవారం బేయిల్‌పై విడుదలయ్యారు. జైలు నుండి విడుదలైన మురళీగౌడ్ మీడియాతో మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో ఎమ్మెల్యేపై వ్యాఖ్యలను జీర్ణించుకోలేని ఆయన అనుచరులు సోమవారం రాత్రి మురళీగౌడ్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు. ఇంటి తలుపులు బద్దలుకొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఫర్నిచర్‌ను, ఇంటి ముందు ఉన్న వాహనాలను ద్వంసం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు మురళీగౌడ్ ఇంటికి చేరుకొని ఆందోళనకారులను తరిమివేశారు.

## మృతుని కుటుంబానికి బిఎంఆర్ పౌండేషన్ సహాయం

**దోమ.పిబ్రవరి 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దోర్నాల్‌పల్లి గ్రామములో ఉప్పరి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి మంగళవారం నాడు మృతుని కుటుంబాన్ని పరమార్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ప్రభుత్వం నుండి రావలసిన రైతుబీమా ఇతర సదుపాయాలు వెంటనే అందిస్తామని కుటుంబ సభ్యులకు తెలియజేశారు.కుటుంబపెద్ద ఉప్పరినర్సయ్య మరణించడంతో తక్షణ సహాయం కోసం బిఎంఆర్ పౌండేషన్ ద్వారా 5000 వేలరూపాయలు నగదు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్యగౌడ్,పాఠశాల చైర్మెన్ గౌస్,గోవర్ధన్,సుబాన్ తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న మనోహర్‌రెడ్డి

# మురళికృష్ణగౌడ్ నోరు అదుపులో పెట్టుకో

**-మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్**



మాట్లాడుతున్న కోహీర్ శ్రీనివాస్

**పెద్దేముల్, పిబ్రవరి 21, ప్రభాతవార్త:** మురళిక్రిష్ణ గౌడ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేదిలేదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కోహీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దేముల్‌లో ఎమ్మెల్యే పేరు చెప్పుకొని సుద్ద వ్యాపారం చేయలేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేను పార్టీ నేతలు ఎవరు కలువకుండా తన స్వార్థ ఏజెండాను అమలు చేసారని ఆరోపించారు. శివస్వాములను రెచ్చగొట్టి ధర్నా చేయించింది మురళిగౌడ్ కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అండదండలతోనే గ్రంథాలయ చైర్మెన్ పదవి చేపట్టలేదా అని అన్నారు. ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేస్తే తాండూరులో తిరగనివ్వబోమని హెచ్చరించారు. 30 ఏళ్ళలో జరగని అభివృద్ధి నాలుగేళ్ళలో పైలెట్ రోహిత్‌రెడ్డి చేసి చూపించారని అన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్దిని చూసి మురళిగౌడ్ జీర్ణించుకోలేక వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని,అవన్ని మానుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ ప్రధానకార్యదర్శి సి.రంగయ్య, రైతుబందు కన్వీనర్ క్రిష్ణగౌడ్, మాజీ వైస్ యంపిపి గోపాల్‌రెడ్డి,సీనియర్ నాయకులు మారెపల్లి పి.వెంకట్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, శిల్పి,ఉపేందర్, రవి నాయక్, వెంకట్‌శ్రీను, సి.రాములు, పెద్దేముల్ బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, వెంకట్,బంగ్లా రఘు తదితరులు పాల్గొన్నారు.



మురళీక్రిష్ణగౌడ్‌పై పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు

## ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం : చైర్మన్ ఉప్పరి మహేందర్

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త;** తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిపై మురళీక్రిష్ణగౌడ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించమని కోట్‌పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. కోట్‌పల్లి మండల కేంద్రంలోని మంగళవారం నాడు మురళీక్రిష్ణగౌడ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని పోలీస్ స్టేషన్‌లో బిఆర్ఎస్ నాయకులు పిర్యాదు చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిపై మురళీక్రిష్ణగౌడ్ నోరు పారేసుకోవడం సమంజసం కాదన్నారు.ఎమ్మెల్యే గారి బిక్షతోటే జిల్లా గ్రంథాలయం చైర్మన్ అయినావు అని గుర్తించుకో అన్నారు. ఎమ్మెల్యే వెంబడి ఉండి ఎన్నో అక్రమాలకు పాల్పడినావు అని అన్నారు. ఈరోజు ఎమ్మెల్యే గారి గురించి మాట్లాడదానికి సిగ్గుండాలన్నారు. తాండూర్ ప్రజలందరూ రోహిత్‌రెడ్డి పనిని చూసి ప్రజలందరు బ్రహ్మరథం పడుతుంటే కావలని కొన్ని నీలాంటి చీడ పురుగులు పిచ్చి మాటలు మాట్లాడితే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షులు అనంద్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్కాకుల మల్లేశం, పతాంగె పాండు, అనిల్‌దొర, బిఆర్ఎస్ పార్టీ కోట్‌పల్లి అధ్యక్షులు శ్రీనివాస్‌గుప్తా,అన్నాసాగర్ అధ్యక్షులు క్రిష్ణ, లింగంపల్లి అధ్యక్షులు అనంత్‌రెడ్డి, బుగ్గాపూరం ఇంచార్జీ నర్సిములుగౌడ్, మండల నాయకులు ఒగులాపూరం రాజు, మోసిన్, సూశీల్‌కుమార్, మంగళి నాగేష్, దినేష్‌కుమార్, చిన్న, పాండు, బందప్ప, దిలీప్‌కుమార్, నర్సిములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి చేతి గుర్తు ప్రత్యేకతను తెలియజేయాలి

**-మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్**

**వికారాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** చేతిలో ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరికి చేతి గుర్తు ప్రత్యేకతను తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులకు మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ దిశా నిర్దేశం చేశారు. మంగళవారం మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ నివాసంలో టీపీసీసీ షోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చామల రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని సోషల్ మీడియా కో ఆర్డినేటర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ ముఖ్యతిథిగా హాజరై ప్రసంగించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం హవాను చాటేందుకు ప్రతి కార్యకర్త సంసిద్దులై ఉండాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు, చేసిన అభివృద్ధి పనులను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేయాలన్నారు. సోషల్ మీడియాలో సందేశాన్ని పంపేటప్పుడు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఫోన్ లేని వ్యక్తి లేరని, పిల్లలు మొదలు వృద్ధుల వరకు ఫోన్‌లను వినియోగిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు చురుకుగా ఉంటూ ఎప్పటికప్పుడు అధికార టీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతిని ప్రజలకు తెలియజేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే బాధ్యత ప్రతి ఒక్క సోషల్ మీడియా నాయకుడి పై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



సోషల్ మీడియా నాయకులతో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు తెలిసేవిదంగా సోషల్ మీడియా నాయకులు పని చేయాలని సూచించారు. సామాజిక మధ్యమాల్లో చురుకుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి శక్తి వంచన లేకుండ కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీ పటిష్టత కోసం కష్టపడ్డ ప్రతి నాయకునికి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు శ్రీనివాస్ ముదిరాజ్, ఆశరాఫ్‌అలీ, సిద్దయ్య ముదిరాజ్, అజీమ్, నర్సింగ్, నరేందర్, మహేందర్, గౌస్, నందు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి, బిఆర్ఎస్‌లది రౌడీ రాజకీయం

**- నేతల ఇండ్లపై దాడులు అప్రజాస్వామికం**
**- జైలు నుండి బెయిల్‌పై వచ్చిన వ్యక్తులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం నేరం**
**- ఏఐసీసీ నేత రమేష్ మహారాజ్ ధ్వజం**



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్ మహారాజ్.

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** బీజేపీ, బీఆర్ఎస్‌లది రౌడీ రాజకీయమని ఏఐసీసీ నేత రమేష్ మహారాజ్ ద్వజమెత్తారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సోమవారం రాత్రి బీజేపీ నాయకులు మురళికృష్ణగౌడ్ ఇంటిపై జరిగిన దాడి ఘటనను కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు. జైలు నుండి బైటకు వచ్చిన మురళీగౌడ్ రెచ్చగొట్టే మాట్లాడటం కూడ తప్పని అన్నారు. అంతేకాకుండా తాండూరు ప్రజలకు అంతా తెలుసని రోహిత్‌రెడ్డి అంటే మురళీగౌడ్, మురళీగౌడ్ అంటే రోహిత్‌రెడ్డి కలిసి పనిచేశారని, ఏదో లావాదేవీల్లో వచ్చిన మనస్పర్థలతో పార్టీ నుండి బయటకు వచ్చారని అన్నారు. ప్రస్తుత పరిస్థితిల్లో బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే సహించలేక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వర్గీయులు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎంతో ప్రశాతంగా ఉన్న తాండూరు వాతావరణాన్ని పూర్తిగా రౌడీయిజంగా మార్చారని విమర్శించారు. తాండూరు ప్రాంతంలో పూర్తిగా ఇసుక మాఫియా రెచ్చిపోతుందని అన్నారు. పోలీసులు కూడ పూర్తిగా బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ జెడ్పిటీసీ ధారాసింగ్, ఉత్తంచంద్, జనార్దన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ప్రబాకర్‌గౌడ్, నాయకులు భీమయ్య, పి.బస్వరాజ్, బంటు వేణుగోపాల్, బాతుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకమ్మగూడలో వైభవంగా శివపార్వతుల కల్యాణం

**-బండమీది జాతరలో కిక్కిరిసిన భక్తజనం**

**నందిగామ ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** నందిగామ మండలం వెంకమ్మ గూడ గ్రామ శివారులో ఉన్న శ్రీ భ్రమరాంభ మల్లీఖార్జున దేవాలయంలో మంగళవారం గ్రామస్థుల ఆధ్వర్యంలో వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.గ్రామ శివారులో ఉన్న ఈ ఆలయం శివనామస్మరణతో మారుమ్రోగింది.మండలంలోని నలుమూలల నుండి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణానికి ప్రముఖ సంఘసేవకులు చెరుకు సరోత్తం రెడ్డి -భారతి దంపతులు స్వామివారికి పుస్తేమెట్టెలు సమర్పించారు.కళ్యాణం జరిపించి స్వామి కృపకు పాత్రులైయ్యారు.

**లోక కళ్యాణం కోసమే ...**

లోక కళ్యాణం కోసమే భగవంతుడు అవతారం ఎత్తాడని,భక్తి మార్గం ద్వారనే ముక్తిమార్గమని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.ప్రతి ఒక్కరూ దైవమార్గాన్ని అనుసరిస్తేనే కుటుంబంలో,సమాజంలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయని అన్నారు.ఈ వేడుకల్లో సర్పంచ్ బుయ్యనీ రజనీత వీరేందర్ గౌడ్,ఎంపిపి ఎం. ప్రియాంక,కేశంపేట ఎంపిపి వై.రవిందర్ యాదవ్,కొత్తూరు ఎంపిపి పిన్నింటి మధుసూధన్ రెడ్డి,మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,షాద్‌నగర్ ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి,చెగూరు ఎఎసిఎస్ చైర్మన్ జి.అశోక్,మాజీ చైర్మన్ విఠల్ ,సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య ,ఎంపిడివో బాల్ రెడ్డి,ఎంపిఓ గిరిరాజ్,గూడూరు సర్పంచ్ సత్తయ్య,నర్సప్పగూడ సర్పంచ్ గోవిందు,అశోక్,ఎంపిటిసి దేపల్లే కుమార్ గౌడ్,నాయకులు డి.సతీష్ పటేల్,బండి రాజు,పట్వారీ శ్రావణ్, సాలయ్య,పాండు కావలి కృష్ణ,ఎమ్మె సత్యనారాయణ,కాట్న శ్రీశైలం,మాజీ సర్పంచ్ మణెమ్మ,మల్లేష్ ,ఎం.రాజు గౌడ్,పబ్బె శేఖర్,వీరేశం పంతులు,బుయ్యని మల్లేష్ గౌడ్,బుయ్యనీ శ్రీనివాస్ గౌడ్,శివాగౌడ్,దేపల్లే శ్రీశైలం గౌడ్,శేఖరప్ప సుధాకర్ అప్ప,సోమలింగం,గోర్లపల్లి రాజు,రెడ్డెమోని శేఖర్,బుగ్గమల్లేష్,ఎస్.బి యాదయ్య,ఆయా గ్రామాల నుండి వచ్చిన భక్తులు తదితరులున్నారు.



శివ పార్వతుల కళ్యాణానికి పుస్తేమెట్టెలు తెస్తున్న చెరుకు భారతి-సరోత్తం రెడ్డి దంపతులు.

## మానవత్వం చాటుకున్న వీర్లపల్లి శంకర్

**- పూరి గుడిసెలో ఉంటున్న సుగుణమ్మకు ఇల్లు నిర్మాణానానికి సహాయం చేస్తానని హామీ**



పూరిగుడిసెలో ఉంటున్న సుగుణమ్మకు భరోసా ఇస్తున్న వీర్లపల్లి శంకర్.

**షాద్‌నగర్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త) :** హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఫరూఖ్‌నగర్ మండలం భీమారం, కంసాన్‌పల్లి గ్రామాల్లో మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు వివరించారు. కంసాన్‌పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా ఓ చోట పూరి గుడిసెలో తన ఇద్దరు కుమారులతో నివాసం ఉంటున్న వడ్డె సుగుణమ్మ వీర్లపల్లి శంకర్‌కు తన గోడును వినిపించింది. అది విన్న వీర్లపల్లి శంకర్ మానవత్వాన్ని చాటుకున్నారు. సుగుణమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి తన వంతు సహాయంగా ఇటుకలు, సిమెంట్, రేకులు ఇప్పిస్తానని ఆ మహిళకు హామీ ఇచ్చారు. ఆ మహిళల ఆనందం వ్యక్తం చేస్తున్న వీర్లపల్లి శంకర్‌కు ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... అధికారం ఉన్న లేకపోయిన ప్రజల కోసమే పనిచేస్తానని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతానని ఆయన పేర్కొన్నారు. బీద ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం ఉన్న నేను ఉన్నానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. దీంతో గ్రామంలోని నాయకులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. మానవత్వం చాటుకోవడంలో వీర్లపల్లికి సహిలేరని పలువురు కాంగ్రెస్ నాయకులు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు బాలరాజ్‌గౌడ్, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు ఆశన్నగౌడ్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కిసాన్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లింగారెడ్డి గూడ అశోక్, కంసాన్‌పల్లి యూత్ కాంగ్రెస్ నాయకుడు మునవార్, బాల్‌రాజ్, మహిళ నాయకురాలు నాగలక్ష్మీ, నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల సంరక్షణ బాధ్యత మనందరిది

**జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆడపిల్లల సంరక్షణ మనందరి భాద్యత జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం జిల్లా భరోసా కేంద్రం వారు పోక్సో బాధితురాలికి స్వయం ఉపాధి కొరకు బాధితుల సహాయ నిధి నుండి కుట్టు మిషన్‌ను మంజూరు చేసి జిల్లా ఎస్పీ కోటిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...బాధితులకు ఎల్లవేళలా పోలీస్ డిపార్ట్‌మెంట్ మరియు భరోసా కేంద్రం అండగా,రక్షణగా ఉంటాయని ఆడపిల్లల సంరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డబల్యూ ,ఎస్ఐ సుస్మిత,భరోసా సభ్యులు పవిత్ర స్వప్న,హిప్సిలా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ వ్యవసాయ అధికారిగా నసీరుద్ధీన్‌కు అవార్డు రావడం అభినందనీయం

**...ఎంపిపి అనురాధరమేష్**



ఏఓ నసీరుద్దిన్‌ను సన్మానిస్తున్న యంపిపి

**పెద్దేముల్, పిబ్రవరి 21, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న నసీరుద్దిన్‌కు జిల్లా ఉత్తమ వ్యవసాయ అధికారిగా అవార్డు రావడం అభినందనీయమని యంపిపి టి.అనురాధరమేష్ అన్నారు. జిల్లా ఉత్తమ మండల వ్యవసాయ అధికారిగా ఎంపికైన నసీరుద్దిన్‌కు మంగళవారం పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా యంపిపి టి.అనురాధరమేష్ మాట్లాడుతూ ఎల్లప్పుడు రైతులకు అందుబాటులో ఉండి వారికి తగు సూచనలు, పంటల దిగుబడి, సస్యరక్షణ చర్యలు చేపట్టడంలో నసీరుద్దిన్ సఫలీకృతం అయ్యారని అందుకు ఆయనకు అవార్డు రావడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 18 మండలాలలో పెద్దేముల్ మండల వ్యవసాయ అధికారి నసీరుద్దిన్‌కు జిల్లా ఉత్తమ వ్యవసాయ అధికారిగా అవార్డు రావడం సంతోషదాయకమని అన్నారు. మునుముందు నసీరుద్దిన్ రైతులకు మరిన్ని సేవలు అందిస్తు ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ లక్ష్మప్ప, ఆర్ఐ రాజిరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, రెగొండి సర్పంచ్ హైదర్, సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, రుక్మాపూర్ మాజీ సర్పంచ్ టి,రమేష్, ఏఈఓ వినయ్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి ఘటనలో 6గురిపై కేసు నమోదు

**తాండూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్ ఇంటిపై దాడి ఘటనలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 6మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తాండూరు పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం రాత్రి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ ఇంటిపై జరిగిన దాడి ఘటనలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అనుచరులైన బీఆర్ఎస్ నాయకులు అనిల్‌బాండ్, జావేద్, అక్బర్, అబ్రార్, అంతారం రాజులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని వివరించారు. చట్ట ప్రకారం వీరిని కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని సీఐ తెలిపారు.

## పరమేశ్వర దేవాలయంకు నూతన సిసి రోడ్డు



.సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు.

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** ఎన్ఆర్‌జిఎస్ నిధుల ద్వార మంజూరైన సీసీ రోడ్డు పనులకు నాగిరెడ్డిపల్లి గ్రామంలోని పరమేశ్వర దేవాలయం ప్రధానద్వారం నుండి 101 మీటర్లు 16 పిట్ల వెడల్పుతో 5లక్షల రూపాయలతోనూతన సీసీ రోడ్డు పనులను ఎంపిటీసి తిరుపతయ్య,సర్పంచ్ హన్మంతు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ బాలరాజ్,రైతుబంధు గ్రామ అధ్యక్షులు వెంకటయ్య, రాంచంద్రయ్య,హన్మంతు,నరేందర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాలిక హత్యచారం సంఘటనలో నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా యాలాల మండలంలో మైనర్ బాలికపై హత్యచారం ఘటనలో నిర్లక్ష్యం వహించిన అగ్గనూర్ ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామీ,క్లాస్ టీచర్ కృష్ణకుమార్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని ఎల్‌ఎచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సూర్యనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నెల 14వ తేదిన యాలాల మండలం పేర్కంపల్లి తాండకు చెందిన మైనర్ బాలికపై అత్యచార ఘటనలో 89 మంది విద్యార్థులను విహరయాత్రకు తీసుకువెళ్లడం జరిగిందని తిరుగు ప్రయాణంలో ఆలస్యం కావడంతో అర్ధరాత్రి సమయంలో ఎచ్ఎం తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా గుర్తుతెలియని వ్యక్తి కారులో బాలికతోపాటుగా నాలుగురు బాలికలను పంపించడం జరిగిందన్నారు.కానీ అందరిని తమ గ్రామాల వద్ద వదిలిన రఘుపతి చివరగా ఉన్న ఒక బాలికపై అత్యచారం చేయడం జరిగిందన్నారు.ఈ విషయం పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఎచ్ఎం,ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని అయన డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే సాయన్న మృతిపై కులవివక్ష చూపడం సరైంది కాదు..

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు క్రాంతికుమార్**

**వికారాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రెండురోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో చేయకపోవడంపై అధికార బీఆర్ఎస్ పార్టీ కుల వివక్షను చూపిందని, ఈ విషయంపై బహుజన సమాజ్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు క్రాంతికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వర్గీయ ఎమ్మెల్యే సాయన్న పేద బహుజన వర్గాలకు చెందిన వ్యక్తి అయినందునే కులవివక్షతో అవమానించారని దుయ్యబట్టారు. గతంలో దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే రామలింగారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల నరసింహయ్య, సినీ ప్రముఖులు మృతిచెందినప్పుడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారని గుర్తు చేశారు. 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి తెలుగు రాష్ట్ర ప్రజలకు సేవలందించిన సాయన్న మరణిస్తే అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరుపకపోవడం అధికార పార్టీ విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆవేదన వెలిబుచ్చారు. ఇలాంటి అసమానతలు, కులవివక్ష చూపడాన్ని నిరసిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో మహనీయుల విగ్రహాల ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వానికి సూచించారు.

## కాలనీలో బెల్ట్ షాపులు బంద్ చేయాలి

తుర్కయాంజల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : తుర్కయాంజల్ మున్సిపాలిటీ కమ్మగూడ 23వ వార్డు లక్ష్మీ నగర్ కాలనీ, సుందరయ్య నగర్ కాలనీ పరిధిలోని బెల్ట్ షాపులు కాలనీలో బెల్టు షాపులు ఎక్కువ కావడంతో మందురాయుళ్లు రాత్రి పగలు తేడాలేకుండా కాలనీలలో తిరుగుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని కాలనీవాసులు భయపడుతున్నారు. చిన్న పిల్లలు, కాలేజ్ విద్యార్థులు మద్యం సేవించి ఎదురు పడుతున్నారని అది చూసి కాలనీవాసులు కౌన్సిలర్ రామవత్ కళ్యాణ్ నాయక్, కాలనీ పెద్దలకు తెలియజేశారు. ఇందుకు స్పందించిన వారు కాలనీలో బెల్టు షాపులు నిషేధించాలని, ఎక్సైజ్ అధికారులకు తెలియజేయడంతో వెంటనే స్పందించిన పోలీస్ బృందం 23వ వార్డు మొత్తం తిరిగి అందరినీ హెచ్చరించి పలు ఇళ్లలో సోదాలు నిర్వహించారు. వనస్థలిపురం ఎస్సై జగన్, ఎక్సైజ్ ఎస్సై సరళ మాట్లాడుతూ కాలనీలో బెల్ట్ షాపులు నిషేధించాలని బెల్ట్ షాపులు పెట్టినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ కాలనీ అధ్యక్షులు దశరథ్‌నాయక్, సుందరయ్యనగర్ కాలనీ అధ్యక్షులు బోడియనాయక్, వివిధ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## చిన్న చెరువులో మందులు పిచికారి : డిసి అరుణకుమారి



చిన్న చెరువును పరిశీలిస్తున్న డిసి అరుణకుమారి, అధికారులు

రామంతాపూర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : రామంతాపూర్ చిన్న చెరువులో దుర్వాసనలు రాకుండా మందులు పిచికారి చేయిస్తున్నట్లు డిసి అరుణకుమారి పేర్కొన్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పలువురు అధికారులతో కలిసి చిన్న చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా చెరువులో దుర్వాసనలు వస్తున్నాయని, చెరువులో వ్యర్థాలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎంటమాలజీ విభాగం అధికారులతో చెరువులో మందులు పిచికారి చేయిస్తున్నామని, చెరువులో పశువుల పేడ, ఇతర వ్యర్థాలు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చెత్త వేస్తూ పట్టుబడిన వారికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా చెరువు పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, శానిటేషన్ డిఇ చందన, సూపర్‌వైజర్ సుదర్శన్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, కాపర్తి మోహన కృష్ణ, బాపట్ల కృష్ణమోహన్, బిఎస్‌పి నాయకులు ఎడ్ల పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## మాణికేశ్వరీనగర్ బస్తీలో ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని వినతి



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న చంద్రారెడ్డి

తార్నాక, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : తార్నాక డివిజన్ మాణికేశ్వరీనగర్ బస్తీలోప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని మాణికేశ్వరీనగర్ అఖిలపక్ష నాయకులు, బీజేపీ సీనియర్ నాయకులు బండచంద్రారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు ఆలకుంట హరి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. బస్తీలో సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న 25 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కనకట్ల హరి,బీజేపీ నాయకులు మణి, వడ్డెర బస్తీ అఖిల పక్షం నాయకులు గండికోట నర్సింహ్మా, ఎ.శ్రీనివాస్, గండికోట విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారవేయవద్దు..డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారవేయవద్దని,ఇంటి ముందుకు చెత్త సేకరణకు వచ్చే వాహనాల్లోనే మాత్రయే పారవేయాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి కోరారు. రాంకీ సంస్థ ఆధ్వర్యంలో డివిజన్‌పరిధిలోని చంద్రబాబునాయుడునగర్ బస్తీలో స్వచ్ఛ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ బస్తీలో సిబ్బందితో కలిసి తిరిగి చెత్తను బయట పారవేయవద్దని సుచించారు. ఇంటి ముందరకు వచ్చే చెత్తవాహనాల్లో మాత్రమే పారవేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఎలాంటి దోమలు, రోగాలు దరిచేరవని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమలో రాంకీ సికింద్రాబాద్ ఇంచార్జ్ దశరథ్, సానిటరీ సూపర్ వైజర్ స్వర్ణ, పద్మావతి, మానస గౌడ్, రాంకీ సిబ్బంది పాల్గొన్నారు.

## డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మూసారాంబాగ్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని ఇంద్రానగర్‌లో రూ. 10 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణం పనులను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. డివిజన్‌లో ఇప్పటివరకు పలుఅభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడడం జరిగిందన్నారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడడానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందు, సాధిక్, అహ్మద్, సరోజ, మల్లేష్, దినేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల రహిత కాలనీలుగా రూపొందిస్తా. బొంతు శ్రీదేవి

కుషాయిగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : కాలనీలలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరించి డివిజన్ మొత్తాన్ని సమస్యలు లేని కాలనీలుగా రూపొందించి ఆదర్శవంతంగా రూపుదిద్దుతానని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి రామ్మోహన్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ శుభోదయ కాలనీ లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా అందిన సమస్యల ఫిర్యాదు పై వెంటనే స్పందించి మంజీరా వాటర్ ప్రెషర్ తక్కువగా వస్తుందన్న విషయమై మెట్రో డీజీఎం సతీష్ తో మాట్లాడి ఎల్ అండ్ టి లైను ఏర్పాటు చేసిన దానికి వెంటనే కనెక్షన్లు ఇచ్చి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గతంలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అందవలసిన పెన్షన్లను త్వరలో అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ళ బాల్రెడ్డి ,కనకరాజు గౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, నరసింహ, జై కృష్ణ సంపత్, సాయిబాబా, గౌడ్, కృష్ణచారి, శ్రీకాంత్, కుమారి,మహిపాల్, నర్సింగ్ రావు, శేఖర్ నాయక్, కొట్టాయా, పరుశురాం,వెంకట్రెడ్డి, ధనుంజయ, గౌడ్,భాను, రామకృష్ణ, జంగయ్య,అనిల్, లక్ష్మి, బయ్యమ్మ, కొట్టాయా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధనాన్ని మింగేస్తున్నా కెసిఆర్ కుటుంబం : సామ రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సామ రంగారెడ్డి, పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసి సిఎం కేసీఆర్ కుటుంబం ప్రజాధనాన్ని పూర్తిగా మింగేస్తున్నారని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్ ఆరోపించారు. ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ కొత్తపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అభివృద్ధి కొరకు రూపాయికూడా ఇవ్వడంలేదనీ జిహెచ్ఎంసిని అప్పుల ఊబిలోకి తోసేశారనీ అన్నారు. బిజెపి అధికారంలో లేకున్న కార్పొరేటర్లుగా జిహెచ్ఎంసి అధికారులతో కొట్లాడి డివిజన్ అభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులులేకుండా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికలలో బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో గట్టు మహేష్, వెంకటేష్, సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు : హనుమంతరెడ్డి

మలక్‌పేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని అస్మాన్‌ఘడ్ విద్యుత్ శాఖ డిఇ హనుమంతరెడ్డి పేర్కొన్నారు. అస్మాన్‌ఘడ్ విద్యుత్ కార్యాలయంలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ వేసవికాలంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో నూతనంగా 26 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా 22 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుతున్నట్లు వివరించారు. డబీర్‌పురలో త్వరలో రూ. 13కోట్లతో నూతనంగా 33/11కెవి సబ్ స్టేషన్‌ను ఏర్పాటుచేయనున్నట్లు పేర్కొన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరాను అందిస్తున్నామన్నారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

## హాత్ సే జోడో నియోజకవర్గ ఇంఛార్జిగా చెకోలేకార్ శ్రీనివాస్

మలక్‌పేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మలక్‌పేట నియోజకవర్గానికి చెందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్ హాత్ సే జోడో కార్యక్రమాలకు ఖైరతాబాద్, నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జిగా నియమితులయ్యారు. ఈ మేరకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చెకోలేకార్ మాట్లాడుతూ తనను ఇంఛార్జిలుగా నియమించిన అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నామన్నారు. తనపై ఉంచిన బాధ్యతలను నెరవేరుస్తామని పేర్కొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీస్ కు సహకరించాలి : ఇన్‌స్పెక్టర్ సీతారాం

కుషాయిగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : ఫ్రెండ్లీ పోలీస్ నినాదంతో ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించి సమాజంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని ఇన్‌స్పెక్టర్ సీతారాం కోరారు. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఇన్స్పెక్టర్ సీతారాములు టిడిపి రాష్ట్ర నాయకులు దూడల సాంబమూర్తిగౌడ్‌బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కాలనీవాసుల సహకారంతో నేరాల నియంత్రణకు పూర్తిగా అడ్డుకట్ట వేయవచ్చన్నారు. ప్రతికాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు పట్ల అవగాహన కలిగి కాలనీలో ఏర్పాటుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు సాయిలు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల మార్కెట్లో అక్రమ నిర్మాణం కూల్చివేత

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: నిబంధనలకు విరుద్ధంగా గడ్డిఅన్నారం పండ్లమార్కెట్లో నిర్మించిన రేకులతో కూడిన ప్రహరీని పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి వేశారు. ఆస్పత్రినిర్మాణంకోసం కేటాయించిన స్థలంలో అక్రమంగా వర్గానికి చెందినవారు నిర్మాణం జరుపుతున్నారని బిజెపి నాయకులు ఆందోళన చేపట్టారు. పోలీసులు జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు కూడా చేశారు. అందుకు స్పందించిన అధికారులు ఎట్టకేలకు రేకులతోకూడిన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఫిర్యాదు చేయగానే పోలీసులు సహకరించి కూల్చివేయడం పట్ల చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నరసింహగుప్తా అధికారులకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్‌వాడి సెంటర్‌కు త్వరలోనే త్రాగునీటి నల్లా కనెక్షన్: అరుణ

సైదాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: భూలక్ష్మినగర్‌లోని అంగన్‌వాడి సెంటర్‌కు త్రాగునీటి నల్లాను ఏర్పాలు చేయిస్తానని సైదాబాద్‌డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. వాటర్‌వర్క్స్ మేనేజర్ శ్రవణ్‌తో కలిసి అంగన్‌వాడి సెంటర్‌ను సందర్శించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ అంగన్‌వాడి సెంటర్‌లో మౌళిక సదుపాయాల కల్పనకు తన పూర్తి సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాజారాం, హరి, శైలజ, దిలీప్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్ : శ్రీరాములుయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరాములుయాదవ్ తదితరులు

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పులపాలు చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి శ్రీరాములుయాదవ్ ఆరోపించారు. ఆర్‌కెపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఫేస్ 3లో ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీరాములు యాదవ్, మహేశ్వరం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ధీరజ్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధా, రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజలను కష్టాలపాలు, అప్పులపాలు చేయడం తప్ప వాళ్లకు చేసిందేమి లేదన్నారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు దగ్గరపడ్డాయి : కొప్పుల



స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కొప్పుల నర్సింహారెడ్డి

హయత్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు దగ్గర పడ్డాయని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ బొమ్మలగుడి చౌరస్తాలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వ ర్యంలో సోమవారం జరిగిన ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం రోడ్లు, పీహెచ్‌సీ సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలలు, డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు నిధులు అందిస్తోందని తెలిపారు. కేంద్ర నిధులను దుర్వినియోగం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించేసరికి కేంద్రం కక్షసాధింపు చర్యలు చేపడుతోందని ఆరోపించడం సరికాదన్నారు. నర్సింహారెడ్డి మాట్లాడుతూ... 8 నెలల సమయంలో 15 కాలనీలకు సంబంధించి కనీస సదుపాయాలను కల్పించానన్నారు. వచ్చేఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన బుద్ధిచెప్పి బీజేపీని గెలిపించాలని కోరారు.

## స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించండి : రాఘవాచారి



మంత్రి కెటిఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రాఘవాచారి

సైదాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్ర స్వర్ణకారసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి, మంత్రి కెటిఆర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్పొరేట్ నగల దుకాణాల వల్ల బంగారు వ్యాపారులకు పనులు దొరక్క కుటుంబాని్న పోషించుకోలేని దుస్థితికి చేరుకుని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, గత ఆరు నెలల నుంచి దాదాపు 11 మంది స్వర్ణకారులు ఆత్మహత్యలకు పాల్పడడం జరిగిందని మంత్రికి వివరించారు. విశ్వకర్మ స్వర్ణకారులకు ప్రత్యేకంగా ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు దాటిన విశ్వకర్మ స్వర్ణకారులకు పెన్షన్‌ను ఇవ్వాలని రాఘవాచారి కోరారు. దొంగబంగారం కొంటున్నారన్న నెపంతో స్వర్ణకారులపై పోలీసులు కేసులు పెడుతూ వేధింపులకు గురిచేస్తున్నారని ఈ సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరారు. కాగా తాము చేసిన విజ్ఞప్తులకు మంత్రి సానుకూలంగా స్పందించారని, స్వర్ణకారుల సమస్యలను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని చెప్పడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామి, రామదాసు లక్ష్మణచారి, రాగిఫని సతీష్‌కుమార్, రత్నమాచారి, .రాజు, భీష్మాచారి, పోతులూరి చారి, బాలేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం : ఎన్వీఎస్ఎస్



ప్రజా గోస, బిజెపి భరోసా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గంలో గతంలో తాను చేసిన అభివృద్ధి తప్పా, ప్రస్తుతం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం రామంతాపూర్ వెంకటరెడ్డినగర్‌లో బిజెపి డివిజన్ కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో జరిగిన ప్రజా గోస, బిజెపి భరోసా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ కక్కిరేణి చేతన ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం పేదలపై పన్నుల భారం మోపిందని, కుటుంబ పాలనను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు ప్రతి కార్యకర్త ముందుకు రావాలని సూచించారు. కార్పొరేటర్ కక్కిరేణి చేతన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాసాచారి, సోమశేఖర్‌గౌడ్,సంజయ్‌పటేల్, సుమన్‌రావు, వెంకన్నగౌడ్, రాగి వెంకట్‌రెడ్డి, వెంకటేష్‌గుప్త, సోమయ్య, రఘు, హరిబాబు, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పనులు పూర్తిచేయకుంటే జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తాం: కార్పొరేటర్

హయత్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: అభివృద్ధి పనులు ప్రారంభించి నెలరోజులవుతున్నా... ఎక్కడికక్కడే నిలిచిపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి జలమండలి అధికారులను ప్రశ్నించారు. గతనెల 28న డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించిన మరుసటి రోజు నుంచి పనులు నిలిచిపోయాయని ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా లేక అధికార పార్టీ నాయకులు ఒత్తిడి తెచ్చి పనులను జరుగకుండా అడ్డుకుంటున్నారా అంటూ జలమండలి జీఎం వినోద్‌ను కార్పొరేటర్ మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి ప్రశ్నించారు.నిత్యం ప్రజలలో ఉంటూ సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషిచేస్తున్న తనపై ప్రజలలో చెడు వచ్చేలా అధికార పార్టీ నాయకులు యత్నిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలని లేనిపక్షంలో జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా దేవాలయ తృతీయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం



పూజలు నిర్వహిస్తున్న దేవాలయ చైర్మన్ వెంకట్‌రెడ్డి దంపతులు

సైదాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: అనుపమ నగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి సహిత గణపతి, సూర్య,అంబిక, భవాని శంకర దేవాలయం తృతీయ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు గణపతిపూజ, పుణ్యహావచనము, పంచగవ్య ప్రాశన, దీక్షాధారణ, వాస్తు, యోగిని, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 22వ తేది శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామివారి కళ్యాణము, 23వతేది శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారికి అభిషేకము, హోమాలు సాయంత్రం ఉత్సవ మూర్తుల ఊరేగింపును అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ ఛైర్మన్ కుదుముల వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.చంద్రశేఖర్‌రెడ్డి, వి.సుధాకర్‌రెడ్డి, ఆర్.రవీందర్‌కుమార్, జి.విష్ణువర్ధన్‌రెడ్డి, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో స్వర్ణ యంత్ర స్థాపన ప్రారంభం

ఎల్‌బినగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని శ్రీఅష్టలక్ష్మి దేవాలయంలో ఈనెల 21వ తేదీనుండి 25వతేదీవరకు ఆలయ ముఖద్వారం, స్వర్ణరథం, ప్రధాన సన్నిధిలో శ్రీమహాలక్ష్మి స్వర్ణయంత్రం స్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీత్రిదండి చిన్నజీయర్‌స్వామి హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామానుజ రామచంద్ర జీయర్‌స్వామి, అహోబల రామానుజీయర్‌స్వామి, శ్రీత్రిదండి దేవనాథజీయర్ స్వాములు హాజరవుతున్నారని భక్తులు పెద్దఎత్తున హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు ఎంతో మేలు

హయత్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: హయత్‌నగర్ డివిజన్ బంజారా కాలనీకి చెందిన పెద్దపోలు భాస్కర్‌గౌడ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా వైద్యానికి 44వేల రూపాయలు ఖర్చువుతందని వైద్యులు తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగోలేని బాధిత కుటుంబసభ్యులు హయత్‌నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు ద్యాగల రాకేష్‌కుమార్‌ను సంప్రదించగా వారు సమస్యను ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి వివరించారు. ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధినుంచి సదరు వైద్య ఖర్చులను మంజూరు చేయించారు. ఈమేరకు మంగళవారం శ్రీధర్‌గౌడ్, రాకేష్‌కుమార్‌లు సదరు చెక్కును బాధితుడికి అందించారు. కార్యక్రమంలో నాయకులు ఇంద్రకరణ్‌రెడ్డి, బాలునాయక్, మనోజ్, సుమన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## పోలీసుల విధులకు ఆటంకం కలిగిన ఒక వ్యక్తి అరెస్ట్

ఉప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఒక వ్యక్తిని ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ ఆనంద్‌నగర్‌కు చెందిన సయ్యద్ జావీద్ 28 డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఈనెల 21వ తేదిన ల్యాండ్ మార్క్ హోటల్‌కు పోలీసులు వెళ్లినప్పుడు నిందితుడు పోలీసులను అడ్డుకున్నట్లు తెలిపారు. ఒక కేసు విషయంపై విచారణ కోసం పోలీసులు వెళ్లగా పోలీసులతో వాగ్వివాదం చేసి విధులకు ఆటంకం కలిగించినట్లు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అందివ్వాలి

అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని మల్టీ పర్పస్ విధానం, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ బృందంతో ఈ నెల 12న పాలపర్తి నుండి ప్రారంభమైన పాదయాత్ర ఈ రోజు అబ్దుల్లాపూర్మెట్ మండలానికి చేరుకున్నారు. మండల కేంద్రంలో కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం శివ గార్డెన్లో సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది, అనాదిగా గ్రామాలకు కనీస వేతనాలు లేకుండా ఉద్యోగ భద్రత లేకుండా అభద్రత భావంతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని వీరి సమస్యలు పరిష్కరించిన నాధుడే కరువయ్యాడన్నారు. కనీస వేతనాలు ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగుతుందని ఈ నెల 28న ఇందిరా పార్కులో జరిగే ముగింపు సభ వరకు ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరించకపోతే ఉధృతమైన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. పాదయాత్ర బృందంలో రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, నాయకులు వెంకటేశు, గణపతి రెడ్డి, మహేష్, సుధాకర్ ఉన్నారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, నాయకులు కిషన్ రవికుమార్, రుద్ర కుమార్ మండల గుండె శివ, నరసింహ, కార్మికులు పాల్గొన్నారు.

## సబితారెడ్డి ఆదేశాలతో ప్రజా సమస్యల గుర్తింపు : మేయర్



డివిజన్లలో పర్యటిస్తున్న మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి, కమీషనర్ నాగేశ్వర్‌రావు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని డివిజన్లలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని మేయర్ ముడావత్ దుర్గదీప్ లాల్‌చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి తెలిపారు. 1వ డివిజన్‌లో కార్పొరేటర్ అర్కల భూపాల్‌రెడ్డి, కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు, డిఇ గోపినాథ్, ఎఇ శ్రీనివాస్, కార్పొరేషన్ పారిశుధ్య సిబ్బంది తదితరులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు స్థానిక ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేషన్ లోని అన్ని వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యలను గుర్తించి కార్పొరేషన్ తరపున వాటిని పరిష్కరిస్తామని వెల్లడించారు. కాగా మేయర్, డిప్యూటీ మేయర్, కమీషనర్ల పర్యటన సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో లంకాల రమేష్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వెంకటేష్, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ స్వర్ణరాజ్ సేవలు మరువలేనివి : రవీందర్‌రావు



ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లను అందజేస్తున్న దృశ్యం

కుషాయిగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : ప్రజాసేవ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి సేవలు ప్రజలు విద్యార్థులు మర్చిపోలేరని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్యమ నేతలు రవీంద్రరావు మరాఠా, కొప్పుల కుమార్, బైరి భాస్కర్‌గౌడ్, పవన్‌కుమార్ పేర్కొన్నారు. కాప్రా ప్రభుత్వ పాఠశాలకు మ్యాజిక్ టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా కంప్యూటర్లను పెద్ద మొత్తంలో సేకరించి అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ఇలాంటి కార్పొరేటర్ గ్రేటర్‌లో నెంబర్ వన్‌గా నిలుస్తున్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడమే లక్ష్యం : చల్లా నర్సింహారెడ్డి



రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న చల్లా: చిత్రంలో మల్‌రెడ్డి తదితరులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిఆధ్వర్యంలో హాత్‌సేవ హాత్ జోడో అభియాన్ పాదయాత్ర జరుగుతుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. వరంగల్‌లో కొనసాగుతున్న రేవంత్‌రెడ్డి పాదయాత్రకు మంగళవారం చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, పార్టీ సీనియర్ నాయకుడు మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో చల్లా నర్సింహారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి రేవంత్‌రెడ్డిని సన్మానించి యాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## సాయిబాబా ఆలయంలో అన్నదానం

సైదాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే దివంగత సుధీర్‌కుమార్ జయంతి సందర్భంగా మలక్‌పేట నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆమిందాల మదన్‌బాబు లక్ష్మినగర్‌లోని షిర్డీ సాయిబాబా దేవాలయంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మదన్‌బాబు మాట్లాడుతూ దివంగత సుధీర్‌కుమార్ పేదల అభ్యున్నతికి ఎనలేని కృషి చేయడం జరిగిందన్నారు. పేద ప్రజల హృదయాల్లో ఆయన ఎప్పటికి చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని అన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి.. అభివృద్ధి జరగాలి: రాణి రుద్రమదేవి



సమావేశంలో ప్రసంగిస్తున్న రాణి రుద్రమదేవి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి అన్నారు. ప్రజాగోస బిజెపిభరోసా కార్యక్రమంలో భాగంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌కు సంబంధించిన వివిధ బూత్‌లకు సంబంధించిన శక్తి కేంద్రం ఇంఛార్జి మంత్రి మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంతో పాటు రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలో ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న అవినీతి, నిరంకుశ, కుటుంబ పాలనకు చరమగీతంపాడాలంటే రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తేవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ బిజెపి కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, పార్టీ నాయకులు ఇర్వింటి శ్రీనివాసచారి, కొండా శ్రవణ్‌కుమార్, శ్రీకాంత్‌గౌడ్, నవీన్, పవన్, పార్టీ, అనుబంధ శ్రేణుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.